# అన్నద్వ కొరకు
# ఒక కానుక

**రచన**
హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని
మసీహె మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం

**అనువాదము**
హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

**ప్రచురణ**
నజారత్ నష్రో ఇషాఅత్
సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

تحفۃ الندوہ


| | | |
|---|---|---|
| పుస్తకము పేరు: | | అన్నద్వ కొరకు ఒక కానుక |
| కూర్పు | : | హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం |
| అనువాదము | : | హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ |
| ముద్రణ | : | 2022 |
| ప్రతులు | : | 250 |
| ముద్రణాలయం | : | ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్ |
| ప్రచురణ | : | నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ 143516, జిల్లా: గుర్దాస్‌పూర్, పంజాబ్, ఇండియా. |

| | |
|---|---|
| Name of Book | : **ANNADWA KORAKU OKA KANUKA (TUHFATUNNADWA)** |
| Compiled By | : Hazrat Mirza Ghulam Ahmad Qadiani Alaihissalam |
| First Edition | : 2022 |
| Copies | : 250 |
| Telugu Translation | : Hafiz Syed Rasool Niyaz |
| Printed at | : Fazl-e-Umar Printing Press Qadian |
| Published by | : Nazarat Nashr-o-Isha'at Qadian, 143516 Dist: Gurdaspur Punjab, INDIA |

**ఇతర వివరాలకు సంప్రదించగలరు**

www.alislam.org

www.ahmadiyyamuslimjamaat.in

# విషయ సూచిక



| క్ర.సం | శీర్షికలు | పుట |
|---|---|---|
| 1. | తొలి పలుకులు | IV |
| 2. | రచయిత ఫోటో | VI |
| 3. | రచయిత పరిచయం | VII |
| 4. | పుస్తక పరిచయం | IX |
| 7. | అత్తబ్లీఘ్ (సందేశము) | 1 |
| 8. | మీర్ నాసిర్ నవాబ్ ఢిల్లీ వాసుల ఉర్దు పద్యము | 5 |
| 9. | ఉర్దు పద్యము తెలుగు లిపిలో | 6 |
| 10. | ఉర్దు పద్యపు తెలుగు అనువాదము | 9 |
| 11. | అన్నద్వ కొరకు ఒక కానుక | 13 |
| 12. | సకల ముస్లిములు, సత్యాన్వేషులకు మరియు దాహముతో వున్న వారికి ఒక గొప్ప శుభవార్త | 30 |

# తొలి పలుకులు

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ కాలములో సంభవించే ప్రతి అంశమును క్షుణ్ణంగా పరిశీలిస్తు తక్షణమే స్పందించే వారు. ఇస్లాం గురించి ఏదేని దుష్ప్రచారము జరిగినచో దానిని వెంటనే ఖండించేవారు. ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంపై చేయబడే ప్రతి విమర్శకు వెంటనే సమాధానమిచ్చుట వారి అలవాటు. వాస్తవానికి ఇస్లాం పునరుజ్జీవము కొరకు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్య సందేశమును ప్రపంచమంతటా వ్యాపింప జేయుటకు అల్లాహ్ తఆలా వారిని పంపించెను.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్య సాక్ష్యముగా అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఒక నిదర్శనము ఇట్లు ప్రస్తావించెను.

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْاَقَاوِيْلِ ﴿٤٥﴾ لَاَخَذْنَا مِنْهُ بِالْيَمِيْنِ ﴿٤٦﴾

ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِيْنَ ﴿٤٧﴾ فَمَا مِنْكُمْ مِّنْ اَحَدٍ عَنْهُ حٰجِزِيْنَ ﴿٤٨﴾

(అల్ హాఖ్ఖహ్-69:45-48) అనగా ఒక వ్యక్తి మాపై ఒక అబద్ధపు దైవవాణిని మోపి వుండినను. మేము నిశ్చయముగా అతనిని కుడి చేయితో పట్టుకొని వుందుము. అతని ధమనిని కోసి వేయుదుము. అప్పుడు అతనిని అల్లాహ్ శిక్ష నుండి రక్షించువాడు మీలో నుండి ఎవడు వుండేవాడు కాడు.


మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ ప్రకటన చేసిన తర్వాత 23 ససంవత్సరముల వరకు క్షేమంగా జీవిస్తు

ప్రపంచానికి దైవ సందేశమందిస్తు విజయవంతమైన జీవితము గడిపినారు. కావున ఒక బూటకపు ప్రవక్తుత్వ ప్రకటనకర్త ఇంత వ్యవధి పొందలేడని స్పష్టమగుతుంది.

కాని హాఫిజ్ ముహమ్మద్ యూసుఫ్ పెన్షనర్ గారు పవిత్ర ఖుర్ఆన్ సూచించిన ఈ నిదర్శనమునకు విరుద్ధంగా ఎందరో బూటకపు ప్రవక్తుత్వ దావాదారులు ఇంతకంటే ఎక్కువ కాలము వరకు గడువు పొందారని వ్రాసినందున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి వాదనను ఖండిస్తు తమ మసీహ్ మౌవూద్ ప్రకటనను నిదర్శములతో సహా ఈ పుస్తకములో ప్రస్తావించిరి.

హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదము తో ఈ పుస్తకమును తెలుగు భాషలో ప్రచురిస్తున్నాము. గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ ఇంచార్జి తెలుగు డెస్క్ దీనిని తెలుగులో అనువదించగా గౌ॥ ముహమ్మద్ లతీఫ్ షరీఫ్ కొండూరు రివ్యూ కమిటి అధ్యక్షులు, గౌ॥ ముహమ్మద్ అక్బర్ గారలు పునఃపరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేశారు. ఈ పుస్తక ప్రచురణలో సహకరించిన వారందరికి అల్లాహ్ తఆలా చక్కటి ప్రతిఫలము నొసంగు గాక! ఈ పుస్తకము సత్యాన్వేషులందరికి ఆధ్యాత్మికంగా ప్రయోజనము కలిగించుగాక!

*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*
*నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్*



హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ
మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్
అలైహిస్సలాం

# హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం

## (రచయిత పరిచయం)

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం 1835 ఫిబ్రవరి 13వ తేదీన భారత దేశములోని ఒక చిన్న పట్టణము ఖాదియాన్‌లో జన్మించారు. బాల్యము నుండే వారు దైవారాధన, దుఆలు (ప్రార్థనలు), పవిత్ర ఖుర్ఆన్‌తో పాటు ఇతర గ్రంథముల పఠనము లో నిమగ్నమై వుండేవారు. అప్పుడు నలు వైపుల నుండి ఇస్లాంపై దాడులు జరుగుతున్నందున దాని దయనీయ స్థితిని చూసి తీవ్ర కలతకు గురయ్యేవారు. ఇస్లాం రక్షణతో పాటు దాని బోధనలను స్వచ్ఛమైన రీతిలో ప్రపంచములో వ్యాపింపజేయుటకు వారు (అ) సుమారు 90 కంటే అధిక పుస్తకములను రచించారు. వేల సంఖ్యలో ఉత్తరములు వ్రాశారు. అనేక ధార్మిక సంభాషణలు, చర్చలు జరిపారు. మానవులకు సృష్టికర్తకు మధ్య సంబంధమేర్పరచు అర్హత గల ధర్మము ఇస్లామ్ మాత్రమే అని, ఇస్లాంను అనుసరించి మానవుడు ప్రవర్తనల పరంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరవచ్చునని వారు (అ) తెలిపారు.

చిన్నతనము నుండే వారు సత్య, దివ్య స్వప్నములతో పాటు దైవ సంభాషణలతో సత్కరించబడిరి. 1889 మార్చి 23వ తేదీన

అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు బైఅత్ ప్రతిజ్ఞ పరంపరను ప్రారంభించి ఒక పవిత్ర సంస్థకు పునాది వేశారు. దైవ సంభాషణలలో క్రమంగా ప్రగతి సంభవించెను. కావున ప్రపంచ మంతటా వివిధ నామములతో గుర్తింపు పొందిన ప్రపంచ సంస్కర్త వాగ్దత్త తానేనని అల్లాహ్ తఆలా ఆదేశముతో ప్రకటించుకొనిరి. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము అవతరించవలసిన మసీహ్, మహ్దీ తానేనని కూడ వారు ప్రకటించారు. ఇప్పుడు అహ్మదియ్య సంస్థ ప్రపంచ పటము లోని 216 కంటే అధిక దేశములలో స్థిరంగా ఏర్పడినది.

1908 మే 26వ తేదీన వారు (అ) పరమపదించిన తర్వాత పవిత్ర ఖుర్ఆన్, ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము వారి (అ) అవతరణ లక్ష్యమును పూర్తి చేయుటకు ఖిలాఫత్ (ఉత్తరాధికాధిత్వ) వ్యవస్థ అహ్మదియ్య సంస్థలో ప్రారంభమయ్యెను. ప్రస్తుతం మసీహ్ ఐదవ ఖలీఫాగా, అహ్మదియ్య జమాఅత్ (సంస్థ) వర్తమాన ఇమామ్ (అంతర్జాతీయ అధినేత)గా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ లండన్ కేంద్రముగా విధులు నిర్వహిస్తున్నారు.

☼☼☼

# పుస్తక పరిచయం

# అన్నద్వ కొరకు ఒక కానుక

(హజ్రత్ మౌలానా జలాలుద్దీన్ షంస్)

ఈ పుస్తకము 1902 అక్టోబర్ 6వ తేదీన ముద్రించబడెను. ఈ పుస్తకపు ఉపోద్ఘాతము "అత్తబ్లీఘ్" (సందేశము) పేరున అరబి భాషలో గలదు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను న్యాయనిర్ణేతగా చేసుకోవాలని అన్నద్వ నివాసులను వారు (అ) ఆహ్వానిస్తు తాను మసీహ్ మౌవూద్ నని తెలిపిన తర్వాత అల్లాహ్ తఆలా తరపున అవతరించానని ప్రమాణము చేసిరి. చివరిలో తమ ప్రతినిధుల ద్వారా నద్వ విద్యావంతులకు దీనిని అందజేస్తానని వాగ్దానము చేసిరి.

**రచన కారణము:**

ఈ రచన వ్రాయుటకు గల కారణమేమనగా 1902 అక్టోబర్ 9,10,11వ తేదీలలో నద్వ విద్యావంతులు అమృత్సర్ కేంద్రముగా ఒక సభ నిర్వహిస్తామని ప్రకటన చేసిరి. ఇలాగే అర్మబయీన్ మూడవ నంబరులో ప్రస్తావించబడిన హాఫిజ్ ముహమ్మద్ యూసుఫ్ పెన్షనర్ గారు 1902 అక్టోబర్ 2వ తేదీన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఉద్దేశిస్తు ఒక కరపత్రము ముద్రించిరి. దానిని ప్రస్తావిస్తు హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి.

"ఈ కరపత్రములో వారిట్లు వ్రాసిరి. తాము సందేశహరుల ము లేదా ప్రవక్తల లేదా అల్లాహ్ అవతారపురుషులమని ప్రకటించిన

వారు ప్రజలను మోసగించు విధంగా అసత్యులైనను 23 సం॥ల (హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ కాలము) వరకు లేదా అంతకంటే ఎక్కువ కాలము వరకు జీవించి వున్నారని నేనొకసారి నోటిమాటగా అంగీకరించాను. వారి వాదన ను దృవీకరించు విధంగా అబూ ఇస్‌హాఖ్ ముహమ్మద్ దీన్ నామము గల వారి ఒక మిత్రుడు ఖత్‌ఉల్ వతీన్ నామము గల ఒక పుస్తకము వ్రాశారు. అందులో అసత్యవాదుల పేర్లు, ప్రకటన కాలముతో పాటు చారిత్రక పుస్తకముల సూచనలు పొందుపర్చ బడ్డాయని అదే కరపత్రములో హాఫిజ్ గారు వ్రాసిరి."

(తుహ్‌ఫతున్నద్వ, రూహాని ఖజాయిన్ సంపుటి 19 పుట 92)

ఇంకా ఇదే కరపత్రములో హాఫిజ్ గారు హ్రజత్ అఖ్దస్ అలైహిస్సలాంకు ఇట్లు సవాలు విసినారు. 1902 అక్టోబర్ 9వ తేదీ నుండి నిర్వహించబడుతున్న సభలో పాల్గొంటున్న భారత దేశ ప్రముఖ విద్యావంతులు "ఖత్‌ఉల్ వతీన్" పుస్తకములో ప్రస్తావించబడిన అభిప్రాయాలను నిజమేనని దృవీకరించినచో మీరు అదే సమావేశములో పశ్చాత్తాపమును ప్రటకించవలెను. ఈ సవాలుకు సమాధానంగా వారు (అ) అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి.

"నాకు వారి గురించి సదాభిప్రాయము లేదు. నిజమైన విషయమేమనగా నేను వారిని నిష్టాపరులుగా భావించడం లేదు.... పవిత్ర ఖుర్‌ఆన్ విజ్ఞానములు తెలిసినవారిగా కూడ నేను నమ్మడం లేదు....కావున వారిని న్యాయమూర్తులుగా ఎలా స్వీకరించగలను. కనుక వారిలోని కొందరు ముఖ్యమైన మౌల్వీలు సత్యాన్వేషుల రూపంలో ఖాదియాన్‌కు వచ్చినచో నేను వారిని సంబోధిస్తు సందేశము అందించగలను."

ఇంకా ఇట్లు వ్రాసిరి.

"ఖత్ఉల్ వతీన్ అనే పుస్తకములో ప్రవక్తుత్వ ప్రకటనకర్తల గురించి అసంబంధ కథనములు వ్రాయబడినవి. అసత్యవాదులు తమ ప్రకటన గురించి నిలకడగా వున్నట్లు, పశ్చాత్తాపమునకు గురి కాలేదని నిరూపించనంత వరకు ఆయా కథనములను నమ్మలేము. వారు అదే అబద్ధము, అసత్య ప్రవక్తుత్వ ప్రకటనతోనే మరణించారని, అప్పటి మౌల్వీ వారి అంత్యక్రియ ప్రార్థన చదవలేదని, వారు ముస్లిముల ఖబ్రిస్తాన్‌లో సమాధి చేయబడలేదని ఆ కాలపు ఏదేని వ్రాతపూర్వక సాక్ష్యము లభించనంత వరకు ఇది నిరూపణ కాదు. ఇలాగే వారు జీవితాంతం అల్లాహ్ వాణి పేరున ప్రకటించిన అసత్యములు ఇప్పుడు ఎక్కడున్నాయో తెలియనంత వరకు ఇది రుజువు కాలేదు."

(తుహ్ఫతున్నద్వ, రూహాని ఖజాయిన్ సంపుటి 19 పుట 94,95)

హాఫిజ్ గారి కరపత్రమునకు సమాధానము ఇచ్చిన తర్వాత వారు అలైహిస్సలాం సాకులు వెతికే అవకాశము ఇవ్వకుండా నద్వ విద్యావంతులనుద్దేశించి తమ మసీహ్ మౌవూద్ ప్రకటనను స్పష్టమైన నిదర్శనములతో ప్రవేశపెట్టిరి. సమావేశము జరిగిన రోజులలో ఖాదియాన్ నుండి ఒక బృందమును పంపించిరి. అందులో సయ్యద్ ముహమ్మద్ అహ్సన్ అమ్రూహి గారు, మౌల్వీ అబూయూసుఫ్ ముహమ్మద్ ముబారక్ సియాల్కోటీ గారు, మౌల్వీ సయ్యద్ ముహమ్మద్ సర్వర్ షాహ్ హజార్వీ గారు, మౌల్వీ ముహమ్మద్ అబ్దుల్లాహ్ కాశ్మీరీ గారు, షేఖ్ యాఖూబ్ అలీ అల్‌హకమ్ పత్రిక సంపాదకులు గారు పాల్గొనిరి. అమృత్సర్ చేరుకున్న తర్వాత నద్వ నివాసుల సలహా తీసుకోకుండానే హాఫిజ్ ముహమ్మద్ యూసుఫ్ గారు స్వంతంగా కరపత్రము ముద్రించారని

తెలిసినది. నద్వ కార్యదర్శితో దీని గురించి ఎలాంటి అనుమతి లేదా అభిప్రాయము వారు తీసుకోలేదు. కావున బృంద సభ్యులు ప్రజలను వ్యక్తిగతంగా కలుస్తు సంస్థ సందేశము అందించిరి. "అన్నద్వ కొరకు ఒక కానుక" అను పుస్తకమును ప్రజలలో పంచి పెట్టి దాని సందేశమును విశాల స్థాయిలో అందించిరి.

✪ ✪ ✪

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْم

# అత్తబ్లీఘ్

## (సందేశము)

ఓ సద్వా ప్రజలారా! మీకును మాకును సమానమైన విషయము వైపు రండి. అనగా పవిత్ర ఖుర్ఆన్ ద్వారా మాత్రమే నిర్ణయించుకుందామని, పరమకారుణ్యమూర్తి అయిన అల్లాహ్ వాఖ్యములతో ఏకీభవించని ఏ నిర్ణయమును ఆమోదించమని అంగీకరించండి.

ఓ అశ్రద్ధ ప్రజలారా! నిశ్చయముగా ఇస్లాం ఒక సత్యమైన ధర్మము. అన్ని రకాల మార్గదర్శకాలు చాలా గొప్పగా పవిత్ర ఖుర్ఆన్‌లో బోధించబడినవి. దాని బోధనలు మాత్రమే చిరకాలం వరకు కొనసాగును. దానిలో స్థిరముగా నున్న ఆదేశములున్నాయి. అది భవిష్యత్తులో సంభవించు రహస్యములు, గతములో జరిగిన సంఘటనలన్నిటిని సూచించును. పవిత్ర ఖుర్ఆన్‌ను విడిచి మరే విషయమును మీరు అంగీకరిస్తారు?

ప్రతి మేలు కలుగజేయునది పవిత్ర ఖుర్ఆన్‌లో గలదని తెలుసుకోండి. ఓ ధర్మనిష్టాపరులారా! దానికి విరుద్ధమైన దుష్ట విషయములను వదిలిపెట్టండి. పవిత్ర ఖుర్ఆన్ సన్మార్గమునకు విరుద్ధమైన ప్రతి విషయము తప్పక నిరాదరణకు గురగునని, దానిని దుష్టులు తప్ప మరెవరు ఆదరించరని తెలుసుకొనుము.

నేను నిశ్చయముగా మసీహ్‌ని. నేను సత్యమును ఆచరిస్తున్నాను. అల్లాహ్ వైపు మార్గదర్శనము చేస్తున్నాను. నేను

మిమ్ములను అల్లాహ్ వైపు ఆహ్వానిస్తున్నాను. అల్లాహ్ శిక్ష నుండి మిమ్ములను హెచ్చరిస్తున్నాను. మీరు పట్టించుకోరా! నేను నా అల్లాహ్ తరపున గొప్ప గొప్ప సంకేతములతో అవతరించాను. మీకు నేర్పబడని విషయములు నాకు నేర్పబడెను. మీరు చూడని విషయములు నాకు చూపబడెను. మీరు సందేహాలు తీర్చుకొనుటకు నా వద్దకు రాకుండానే నన్ను తిరస్కరిస్తారా!

ఈసా నిస్సందేహంగా మృతి చెందారు. మరల ప్రాణముతో వారెన్నటికి రారు. ఓ అవివేక ప్రజలారా! మీరు పవిత్ర ఖుర్‌ఆన్‌ను తిరస్కరించకండి. మీరు ఊహిస్తున్నట్లు ప్రళయ దినము కంటే ముందు వారు అవతరించినచో క్రైస్తవులు సన్మార్గము కోల్పోయిన విషయము గురించి వారిని ప్రశ్నించినప్పుడు వారెందుకు నిరాకరింతురు? మీరు చెప్తున్నట్లు నాకు తెలియదని వారు సాకులు చెప్పగలరా. నా తర్వాత వారు సన్మార్గము కల్పోయిన విషయము నాకు తెలుసు, ఎందుకనగా నేను ప్రపంచమునకు తిరిగి వెళ్లినప్పుడు వారు చేస్తున్న విషయములన్నిటిని చూశానని వారు సమాధానము ఇవ్వరు. కాని వారు ఈ విధంగా బదులిచ్చినచో సత్యము పలికిన వారయ్యేది. ఓ అల్లాహ్! నీ అనుమతితో నేను ప్రపంచానికి తిరిగి వెళ్లినప్పుడు 40 సం॥ల వరకు అక్కడ వుండి వారు నన్ను, నా తల్లిని మొండిగా ఆరాధిస్తున్నట్లుగా నేను చూశాను. కావున నేను వారి సిలువలను ధ్వంసం చేశాను. ఆ కాలములోని ప్రజలను సంస్కరించితిని. వారిలోని చాలా మందిని నేను హతమార్చితిని, వారిలోని చాలా మంది తమ తప్పును గ్రహించి దైవ ఏకత్వమును అంగీకరించిరి.

క్రైస్తవులను అడగండి. ప్రళయ దినమున ఈసా ఎందుకు నిరకారించారు. ఏమియును తెలియని వ్యక్తుల వలె తమ వద్ద

వున్నటువంటి సాక్ష్యమును ఎందుకు దాచిపెట్టారు.

అల్లాహ్ ప్రమాణముగా నన్ను అతడే పంపాడు. మీరు సత్యవంతులే అయినచో అల్లాహ్ ప్రమాణము చేయండి. అనేక సంకేతములు నాకు అందించబడెను. నేను సూచించిన విషయము తప్ప మిగతా దారులన్నిటిని పవిత్ర ఖుర్ఆన్ మూసివేసెను. కనుక మీరెక్కడికి పారిపోగలరు?

నేను శతాబ్దపు ఆరంభములో అవతరించానని మీకు తెలుసు. రమజాన్ మాసములో చంద్రునికి, సూర్యునికి గ్రహణము సంభవించెను. పరమకారుణ్యమూర్తి అయిన నా అల్లాహ్ తరపున ఈ రెండు సంకేతములు నా కొరకు వెలువడినవి. అనంతరం ప్రజలు గమనించవలెనని తావూన్ మహమ్మారి వ్యాపించెను. అల్లాహ్ తఆలా సంకేతములను మీరెందుకు చూడడం లేదు. మీకేమైనది. లేదా మీరు కండ్లారా వీక్షిస్తున్న విషయముల పట్ల అసంతృప్తికి గురగుతున్నారా.

ఓ ప్రజలారా! అల్లాహ్ తఆలా తరపున నా వద్ద వున్నటు వంటి సాక్ష్యములను మీరు విశ్వసించగలరా. ఓ ప్రజలారా! అల్లాహ్ తఆలా తరపున నా వద్ద వున్నటువంటి సాక్ష్యములను మీరు అంగీకరించగలరా. నా అల్లాహ్ సాక్ష్యములను మీరు గణించాలని భావించినచో గణించలేరు. తొందరపాటుకు గురవుతున్న ఓ ప్రజలారా! అల్లాహ్‌కు భయపడండి.

మేము ప్రవక్తను పంపించిన సందర్భములలో మీరు కోరనిది అతడు చెప్పినచో అతనిని ఎదురించితిరి. అతనితో క్రూరంగా ప్రవర్తించితిరి. అసత్యవాది అనిరి. కొందరిని చంపివేసితిరి గూడ. మన అల్లాహ్ సహాయము మాకు లభించినది. ఓ మోసకారులారా! మీకు అల్లాహ్ సహాయము లభించదు. నన్ను హత్య చేయాలని

మీరు ధార్మిక తీర్పులు వెల్లడిస్తారా, న్యాయస్థానములలో నాకు వ్యతిరేకముగా వాజ్యములు మోపుతారా? అయినను మీకు పశ్చాత్తాపము కలుగదు. అల్లాహ్ అతని ప్రవక్త తప్పక విజయము సాధిస్తారని అల్లాహ్ తఆలా నిర్ణయించి వున్నాడు. యుద్దానికి దిగుతున్న వ్యక్తులారా! మీరు అల్లాహ్‌ను ఓడించలేరు.

అల్లాహ్ ప్రమాణముగా నేను సత్యవంతుణ్ణి, అబద్ధములు సృష్టించే వారిలోని వాడను కాదు. నేను మీకు స్పష్టమైన నిదర్శనము లు చూపినను మీరు నన్ను తిరస్కరిస్తారా? మీరు అల్లాహ్ వైపు తిరిగి రారా? లేదా మీరు మీ మసీహ్ మాదిరిగా శాశ్వత జీవితం పొందినారా?

మీరు అన్నూర్, అత్తహ్‌రీమ్, అల్‌ఫాతిహా అధ్యాయములను పఠించరా? లేదా వాటి పఠన మీకు అసంతృప్తిని కలిగిస్తుందా? అవి మీకు సంబంధించినవి కావా?

ఓ అన్నద్వ (ప్రాంత) ప్రజలారా! మీరు కండ్లు తెరుచు కొనుటకు, మీకు అల్లాహ్ స్పష్టమైన సంకేతములను అందించుటకు నేను ఈ ఉత్తరము వ్రాసినాను. కావున దీని తర్వాత మీరు సాకులు చెప్పకూడదు, నాతో వివాదానికి దిగ కూడదు.

**"అన్నద్వ కొరకు ఒక కానుక"**

అని నేను దీనికి నామకరణం చేశాను. మీ స్పందన ఎలా వుంటుందో చూడడానికి దీనిని నేను మీకు పంపుతున్నాను.

గర్వమునకు పాల్పడని ప్రజల కొరకు దీనిని శుభదాయకం చేయాలని నేను అల్లాహ్‌తో దుఆ చేస్తున్నాను. ఓ అల్లాహ్! నువ్వు ఆదేశించిన సందేశమును నేను అందించినట్లు సాక్షిగా వుండుము. నీ సందేశమును నిర్భయముగా అందించిన వారిలో నా పేరు కూడ పొందుపర్చుము. ఆమీన్, సుమ్మ ఆమీన్.

# గౌII మీర్ నాసిర్ నవాబ్ ఢిల్లీ వాసుల ఉర్దూ పద్యము

کشتیٔ نوح و دعوت الایمان
ہے عجب اِک کتاب عالی شان

تازہ ہوتا ہے اس کو پڑھ کر دیں
اس سے بڑھتی ہے رونق ایمان

ہے یہ آبِ حیات سے بہتر
مُردہ روحوں کو بخشتی ہے جان

اس کی تعریف سے ہوں مَیں عاجز
وصف سے اس کے لال میری زبان

گُمرہوں کی ہے رہنما یہ کتاب
ہے ہدایت کا ان کے یہ سامان

بیکسوں کی ہے تکیہ گاہ یہی
لاعلاجوں کا اس میں ہے درمان

ہیں مضامین اس کے لاثانی
ہے خدا کے رسول کا یہ نشان

اس سے کھلتے ہیں دین کے عقدے
غور سے گر اسے پڑھے انسان

علم آتا ہے جہل جاتا ہے
دور ہوتے ہیں اس سے وہم و گمان

باغ دنیا نہیں یہ جنت ہے
جس میں پھرتے ہیں حور اور غلمان

اس میں ہیں شِیر و شہد کی نہریں
جا بجا اس میں قصر عالی شان

کشتیٔ بے نظیر ہے یہ مفت
کوئی اُجرت کا یاں نہیں خواہان

جس نے ہم کو عطا یہ کشتی کی
ایسے ملّاح پر ہیں ہم قربان

یا الٰہی تو ہم کو دے توفیق
کیونکہ تو ہے رحیم اور رحمان

دور ہوں ہم سے نفس کے جذبات
ہم سے بھاگے پرے پرے شیطان

تیرے حکموں پہ ہم چلیں دن رات
دل سے ہم مان لیں ترے فرمان

ہم سے تو خوش ہو تجھ سے ہم راضی
جسم سے جب ہمارے نکلے جان

تیرا بندہ ہے ناصرؔ عاجز
چاہتا ہے یہ تجھ سے تیری امان

تیری رحمت کا تجھ سے خواہاں ہے
فضل کا تیرے تجھ سے ہے جویان

دور کر اس کے بوجھ اے مولیٰ
راستہ اپنا اس پہ کر آسان

اتقیا میں اسے بھی شامل کر
رحم کر رحم اس پہ اے سُبحان

ڈھانک دے اسکے عیب اے ستّار
کہ یہ رکھتا ہے تجھ پہ نیک گمان

بطفیل محمد و احمد
درد کا اِس کے جلد کر درمان

دِل سے اپنے یہ ہے غلامِ امام
کر مدد اِس کی ظاہر و پنہان

# ఉర్దు పద్యము తెలుగు లిపిలో

1. కిష్తియె నూహ్ వ దావతుల్ ఈమాన్
హై అజబ్ ఎక్ కితాబ్ ఆలీషాన్
2. తాజా హోతా హై ఇస్‌కో పఢ్‌కర్ దీc
ఇస్ సే బఢ్‌తీ హై రౌనఖె ఈమాన్
3. హై ఎ ఆబె హయాత్ సే బెహ్‌తర్
ముర్ద రూహోంc కో బఖ్‌ష్తీ హై జాన్
4. ఇస్ కీ తారీఫ్ సే హుంc మైc ఆజిజ్
వస్ఫ్ సే ఇస్ కీ లాల్ మేరీ జబాన్
5. గుమ్రాహోంc కీ హై రహ్‌నుమా ఎ కితాబ్
హై హిదాయత్ కా ఉన్ కే ఎ సామాన్
6. బేకసోంc కీ హై తక్యా గాహ్ ఎ కితాబ్
లా ఇలాజోంc కా ఇస్‌మేంc హై దర్మాన్
7. హైంc మజామీన్ ఇస్ కే లాసానీ
హై ఖుదా కే రసూల్ కా ఏ నిషాన్
8. ఇస్ సే ఖుల్‌తే హైంc దీన్ కే ఉఖ్‌దే
ఘౌర్ సే గర్ ఇసే పఢే ఇన్‌సాన్
9. ఇల్మ్ ఆతా హై జహ్ల్ జాతా హై
దూర్ హోతే హైంc ఇస్ సే వహ్‌మ్ వ గుమాన్

10. బాఘొ దున్యా నహీం ఎ జన్నత్ హై
జిస్ మే! ఫిర్తే హైం హూర్ ఔర్ ఘిల్మాన్
11. ఇస్ మేం హైం షీర్ వషహెద్ కీ నెహ్రైం
జా బజా ఇస్ మేం ఖస్ర్ ఆలీ షాన్
12. కిష్తియె బే నజీర్ హై ఎ ముఫ్త్
కోయీ ఉజ్రత్ కా యాం నహీం ఖవాహాన్
13. జిస్ నే హమ్కో అతా ఏ కిష్తీ కీ
ఐసే మల్లాహ్ పర్ హైం హమ్ ఖుర్బాన్
14. యా ఇలాహీ తూ హమ్కో దే తౌఫీఖ్
క్యూం కే తూ హై రహీమ్ ఔర్ రహ్మాన్
15. దూర్ హెూం హమ్సే నఫ్స్ కే జజ్బాత్
హమ్ సే భాగే పరే పరే షైతాన్
16. తేరే హుక్మోం పే హమ్ చలైం దిన్ రాత్
దిల్ సే హమ్ మాన్లైం తెరే ఫర్మాన్
17. హమ్సే తూ ఖుష్హెూ తుజ్సే హమ్ రాజీ
జస్మ్సే జబ్ హమారే నిక్లే జాన్
18. తేరా బందా హై నాసిర్ అజీజ్
చాహ్తా హై ఏ తుజ్సే తేరీ అమాన్
19. తేరీ రహ్మత్ కా తుజ్సే ఖావాహాం హై
ఫజ్ల్ కా తేరే తుజ్సే హై జోయాన్

20. దూర్ కర్ ఇస్ కే బోఝ్ అయ్ మౌలా
రాస్తా అప్నా ఉస్‌పే కర్ ఆసాన్

21. అత్‌ఖియా మేఁ ఉసే భి షామిల్ కర్
రహ్‌మ్ కర్ రహ్‌మ్ ఉస్ పే అయ్ సుబ్‌హాన్

22. ఢాన్క్ దే ఉస్ కే ఐబ్ అయ్ సత్తార్
కే ఏ రఖ్‌తా హై తుఝ్ పే నేక్ గుమాన్

23. బతుఫైల్ ముహమ్మద్ వ అహ్మద్
దర్ద్ కా ఉస్ కే జల్‌ద్ కర్ దర్మాన్

24. దిల్ సే అప్నే ఏ హై ఘులామె ఇమామ్
కర్ మదద్ ఇస్ కీ జాహిర్ వ పిన్‌హాఁ

# ఉర్దు పద్యపు తెలుగు అనువాము

1. నూహ్ నావ, విశ్వాసానికి ఆహ్వానము
ఇదొక మహా గొప్ప స్థాయి గల గ్రంథము
2. దీనిని పఠించినచో ధర్మము తాజా అగును
దీని ద్వారా విశ్వాస కాంతి పెరుగును
3. ఇది ప్రాణ దాత కంటే ఉత్తమమైనది
నిర్జీవ ఆత్మలకు ఇది ప్రాణము పోయును
4. దీనిని ప్రశంసిచుట నాకు సాధ్యం కాదు
దీనిని ప్రశంసిస్తు నా నాలుక ఏర్రబారెను
5. దుర్మార్గుల కొరకు ఈ గ్రంథము మార్గదర్శి
వారి సన్మార్గమునకు ఇది ఏర్పాట్లు చేస్తుంది
6. నిరాశ్రయులకు ఇద ఆశ్రయము కల్పించును
చికిత్స పొందని వారికి ఇది చికిత్స చేయును
7. దీని జ్ఞానాంశములు సాటిలేనివి, అద్వితీయమైనవి
ఇది దేవుని అవతారపురుషుని చమత్కారము
8. ధార్మిక సమస్యలు దీనితో పరిష్కారమగును
ఇందుకు దీనిని మానవుడు శ్రద్ధగా పఠించవలెను
9. జ్ఞానము వస్తుంది, మూర్ఖత్వము దూరమగుతుంది

దీని ద్వారా అపోహలు, ఊహాలు దూరమగును

10. ప్రపంచము తోట (స్వర్గము) కాదు, ఇది స్వర్గము
ఇందులో కన్యలు, సేవకులు తిరుగుతుందురు

11. ఇందులో తియ్యని, తేనె కాలువలు గలవు
ఇందులో అధికంగా అద్భుత భవనములుండును

12. ఇదొక నిరుపమాణమైన ఉచిత నావ
ఇక్కడ ఎవరైనా సరే ప్రతిఫలము ఆశించరు

13. మనకు ఇటువంటి నావ అందించిన వారు
ఆ నావకుని కొరకు మేము త్యాగమగుదుము

14. ఓ అల్లాహ్! నువ్వు మమ్ములను అనుగ్రహించుము
ఎందుకనగా నువ్వు దయామయుడవు, కారుణ్యమూర్తివి

15. తుచ్ఛ కోరికలు మా నుండి దూరమగుగాక!
షైతాన్ మా దరి చేరకుండా దూరము పారిపోవుగాక!

16. దివారాత్రులు మేము నీ ఆదేశములను పాటింతుముగాక!
నీ ఆదేశములను మేము మనసారా అంగీకరింతుముగాక!

17. మాతో నువ్వు ఆనందింతువు, నీతో మేము రాజీ పడుదుము
గాక! మా ప్రాణము శరీరము నుండి వెళ్లినప్పుడు

18. నీ బలహీనమైన దాసుడు నాసిర్ (అనగా కవి)
ఇతడు నీతో నీ రక్షణ ఆశిస్తున్నాడు

19. నీ కరుణను నీతో పొందాలని అభిలాషిస్తున్నాడు

→

నీ శుభమును నీ ద్వారా అన్వేషిస్తున్నాడు

20. ఓ అల్లాహ్! ఇతని భారములను నువ్వు దూరము చేయుము

నీ మార్గమును అతని కొరకు సులభతరం చేయుము

21. ధర్మమూర్తులలో ఇతనిని (నన్ను) కూడ నువ్వు చేర్చుము

ఓ అల్లాహ్! ఇతనిని కరుణించుము, కరుణించుము

22. ఓ అల్లాహ్! ఇతని లోపములను కప్పివేయుము

ఎందుకనగా ఇతడు నీ పట్ల మంచి ఆశతో వున్నాడు

23. హజ్రత్ ముహమ్మద్ సల్లం, హజ్రత్ అహ్మద్ పేరున

అతని బాధను త్వరగా దూరము చేయుము ఓ రక్షకుడా!

24. ఇతడు ఇమామ్‌కు మనసారా దాసునిగా మారెను

బాహ్యాంతరముగా ఇతనికి సహాయమందించుము

# అన్నద్వ కొరకు ఒక కానుక

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ
نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡم

*నా ప్రతి శ్వాసతో అల్లాహ్ సహాయము అందుతుంది*
*దానిని వీక్షించగల కనులున్నవారు ఎక్కడున్నారు?*

నేడు 1902 అక్టోబర్ 2వ తేదీన నాకొక కరపత్రము అందినది. అది హాఫిజ్ ముహమ్మద్ యూసుఫ్ పెన్షనర్ ద్వారా నా పేరున ముద్రించబడినది. అందులో వారిట్లు వ్రాసిరి. ఎవరైతే సందేశహరునిగా లేదా ప్రవక్తగా లేదా అవతారపురుషునిగా తమను తాము ప్రకటించుకొనెనో అటువంటి వారు ప్రజలను మోసగించే ఉద్దేశముతో చేయబడిన అసత్యముతో 23 సం॥ల కాలము (అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ కాలము) వరకు మాత్రమే కాక అంతకంటే ఎక్కువ బ్రతికి వుండిరని నేనొక సారి నోటిమాటగా అంగీకరించి యుంటిని. అదే కరపత్రములో హాఫిజ్ గారు ఇంకా ఇట్లు వ్రాసిరి. వారి ఈ ప్రకటనను బలపరుస్తు అబూఇస్హాఖ్ ముహమ్మద్ దీన్ నామము గల వారి ఒక మిత్రులు 'ఖత్ఉల్ వతీన్' పేరుతో ఒక పుస్తకము రచించారు. అందులో అసత్య ప్రవక్తుత్వ ప్రకటితుల పేర్లు, ప్రకటన చేసిన తర్వాతి కాలమును చరిత్ర పుస్తకముల ఆధారంగా పొందుపర్చిరి. ఈ విషయము మొత్తమునకు సారాంశము ఏమనగా హాఫిజ్ గారికి పవిత్ర ఖుర్ఆన్ సూక్తి لوتقول (లౌ తఖవ్వల) మీద నమ్మకము

లేదు. విశ్వసించవలెనని ఆశించడం కూడ లేదు. అలాగే సూక్తి وَاِنۡ يَّكُ كَاذِبًا فَعَلَيۡهِ كَذِبُهٗ (అల్ ము'మిన్:40/29) పై కూడ వారికి విశ్వాసము లేదు. ఇలాంటి విశ్వాసము కలిగి వుండాలని కోరుకోవడం కూడ లేదు. ఎందుకనగా 'ఖత్ఉల్ వతీన్' రచన పవిత్ర ఖుర్ఆన్ ఈ సూక్తులను రుద్ద చేసెను. వారి దృష్టిలో ఈ సూక్తులన్ని అనగా وَقَدۡ خَابَ مَنِ افۡتَرٰى (తాహా:20/62)

اِنَّ الَّذِيۡنَ يَفۡتَرُوۡنَ عَلَى اللّٰهِ الۡكَذِبَ لَا يُفۡلِحُوۡنَ (అన్నహ్ల్:16/117)

فَبَدَّلَ الَّذِيۡنَ ظَلَمُوۡا قَوۡلًا غَيۡرَ الَّذِىۡ قِيۡلَ لَهُمۡ فَاَنۡزَلۡنَا عَلَى الَّذِيۡنَ ظَلَمُوۡا رِجۡزًا مِّنَ السَّمَآءِ

(అల్ బఖరహ్:2/60) రద్దు చేయబడినవి. ఇకపై వీటిని ఆచరించ వలసిన అవసరం లేదు. ఇంకా ఈ సూక్తులలో మరొక సూక్తి సైతం వున్నది. అనగా అందులో అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. ఈ ప్రవక్త ఒక వేల కొన్ని విషయములను స్వయంగా సృష్టించుకొని నా పేరు చెప్పినచో నేను అతనిని పట్టుకొనెదను, అతని ప్రాణ ధమనిని కోసి వేసేవాడిని. సారాంశమేమనగా ఈ సూక్తులన్ని ఖత్ఉల్ వతీన్ రచన ద్వారా రద్దు అయినవి. పైన పొందుపర్చబడిన సూక్తులలో అల్లాహ్ తఆలా జారీ చేసిన హెచ్చరకలన్నియు వాస్తవ విరుద్ధమైనవని రుజువగుతున్నది. ఈ సందేశహరులందరు అసత్యమాడినను హాఫిజ్ గారి ప్రకటన ప్రకారము నాశనము చేయబడే వారు కాదు. అనగా దైవ ప్రభుత్వములో అసత్యవాదులకు ఎలాంటి ఏర్పాట్లు లేదు. అక్కడికి ప్రతి ఒక్క బూటకపు వ్యక్తి చేరుకోవచ్చును. ❁[1] ఎవరైనా ఒక ప్రవక్త అల్లాహ్‌పై

❁(1) వాస్తవానికి హాఫిజ్ గారి దృష్టిలో అసత్య సందేశహరులకు ఇంతటి →

నిందమోపినచో అతనికి ఇహలోకములో శిక్ష లభించినచో అల్లాహ్ చట్టముల కంటే మానవ ప్రభుత్వ చట్టములు ఉత్తమమైనట్లు అగును. వాటిలో అసత్య దస్తావేజులు సిద్ధము చేసిన వ్యక్తులు తక్షణమే పట్టుబడి శిక్షించబడుతారు. పవిత్ర ఖుర్ఆన్ అవతరణ పూర్తి అగుటకు పట్టిన 23 సం॥ల కాలము వరకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు గడువు లభించుట, వారిని హతమార్చుటకు చేయబడిన విరోధుల ప్రయత్నములు విఫలమై, వారు సురక్షితముగా వుండుట, జీవిత గడువు పూర్తి చేసుకొని అల్లాహ్ ఆదేశముతో పరమపదించుట, నా గురించి కూడ 80 సంవత్సరముల జీవితము లభించునని భవిష్యవాణి గలదు, అప్పటి వరకు నేను అన్ని పనులు పూర్తి చేసుకుంటాను, ఇవన్ని హాఫిజ్ గారి దృష్టిలో మహిమలు కావని లేదా ఇటువంటి భవిష్యవాణీల వలన ఒకరు సత్యవంతులుగా పరిగణించబడరని స్పష్టమైనది. సారాంశమేమనగా నేనైనా లేదా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు

సహాయము లభించినచో ప్రాణ శత్రువులు తీవ్ర ప్రయత్నములు చేసినను తమ మతమును ప్రపంచములో స్థిరపరచుకోగలిగినచో, ఈ సూత్రము వలన సత్య సందేశహరులందరు విఫలమైనట్లే అగును. ఇదే నిజమైనచో సత్యము అసత్యములో వ్యత్యాసము కనిపించదు. వేలాది శత్రువుల వందలాది దురుద్దేశములు, కుట్రలు, ప్రయత్నములకు విరుద్ధంగా అవతారపురుషుని ప్రాణమును రక్షించుట, మతమును ప్రపంచములో స్థిరపర్చుట వాస్తవానికి అల్లాహ్ తఆలా గొప్ప మహత్యము. అది సత్య, సంపూర్ణ ప్రవక్తలకు మాత్రమే లభించును. ఇటువంటి మహత్యములో అసత్య సందేశహరులు కూడ చేరినచో మహిమల పట్ల నమ్మకము సడలి పోవును. నిజమైన ప్రవక్త సత్యముపై ఎలాంటి గట్టి సాక్ష్యము వుండదు. హాఫిజ్ గారిపై విచారము! ఇస్లాంను అంతమే చేశారు. ఇలాంటి హాఫిజ్లు వుంటే సంక్షోభమే ఏర్పడును. ***సమాప్తం.***

అలైహి వసల్లం అయినా హాఫిజ్ గారి విశ్వాసము ప్రకారము తమ సత్యము కొరకు ఈ నిదర్శనమును ప్రవేశపెట్టలేము. ఇందులో అసత్యుడు సైతం చేరవచ్చును. కాని ఇలా పవిత్ర ఖుర్ఆన్ బోధన మొత్తం పొరపాటగును. ఎందుకనగా ప్రతి అసత్యుడు పట్టుబడును, అవమాన పర్చబడును, తప్పక నాశనమగును, సఫలము కాదని కూడ పవిత్ర ఖుర్ఆన్ ద్వారా రుజువగుతుంది. అల్లాహ్ సంస్థను ఉద్ధేశపూర్వకంగా నాశనము చేయదలచిన అసత్యుడు నాశనము కావలెనని మానవ వివేకము కూడ ఆశిస్తుంది. ఇదే విషయము పదే పదే మాజీ దైవ గ్రంథములలో కూడ గలదు. కాని చాలా మంది అసత్య దైవవాణీలు, అసత్య ప్రవక్తుత్వము పొందినట్లు ప్రకటనలు చేశారు, వారి ప్రకటనల కాలము 30 సంవత్సరముల వరకు కొనసాగినది, వారు తమ ప్రవక్తుత్వమును గట్టిగా ప్రకటిస్తుండిరి, అసత్య దైవవాణీల ప్రకటనను చివరి వరకు వీడలేదు, తుదకు అదే అవిశ్వాసముతో మరణించారు, అయినను అల్లాహ్ తఆలా వారి వయసు, పనులలో శుభము కల్పించెను, శిక్షించలేదు, వారు పశ్చాత్తాపము వ్యక్తపరచినట్లు ఎన్నడు రుజువు కాలేదు, వారి పశ్చాత్తాపము ఎన్నడు దేశములో ప్రకటించబడి వారు మరల ముస్లిములు అయినట్లు ప్రజలకు తెలియ లేదు. ఈ విషయములు సాక్ష్యాలతో సహా 'ఖత్‌ఉల్ వతీన్'లో వ్రాయబడి యున్నాయని హాఫిజ్ గారు అంటున్నారు. ఇంకా హాఫిజ్ గారు ఇట్లు వ్రాసిరి. ఐదు వందల రూపాయల బహుమతి అందుకొనే కోరిక నాకు లేదు. దీనికి బదులు నేను ఆశిస్తున్నదేమనగా 1902వ సం॥ అక్టోబర్ 9వ తేదీన అమృత్సర్‌లో నిర్వహించబడే నద్వతుల్ ఉలమా వార్షిక సభలో భారత దేశ ప్రముఖ విద్యావంతులు పాల్గొంటున్నారు. మిర్జా గారు అనగా నేను 'ఖత్‌ఉల్ వతీన్'లో

వ్రాయబడిన అభిప్రాయాలను నిర్ణయించబడిన న్యాయనిర్ణేతలు అనగా నద్వతుల్ ఉలమా విద్యావంతుల దృష్టిలో సరియైనవని తేలినచో అనగా నద్వ విద్యావంతులు అంగీకరించినచో నేను ఏ వయసు నుండి దైవవాణీలు అందుతున్నాయని ప్రకటించినానో, వేలాది వాక్యములను దైవవాణీలుగా వ్రాసినానో, అవన్ని ప్రపంచములో ప్రసిద్ధి చెందినవి, వాటిని ప్రజలు ప్రచారము చేశారు, అల్లాహ్‌పై అసత్యమాడిన వారు నాశనము కాలేదు, నా లాంటి జమాఅత్ వారు సృష్టించుకున్నారు, కనుక ఆ సభలో నేను పశ్చాత్తాపము ప్రకటించవలసి వుండును. నద్వ విద్యావంతుల కు అల్లాహ్ తఆలా సద్బుద్ధి ప్రసాదించినచో, వారిలో నిష్టాపరత, న్యాయము వున్నచో, పరిశీలించుటకు పూర్తి సమయం లభించినచో వారు తప్పక నా అభిప్రాయము, హాఫిజ్ గారి 'ఖత్‌ఉల్ వతీన్' ను చూసి నిజమైన తీర్పు వెల్లడిస్తారని నేను ఆశిస్తున్నాను. కాని నేను అమృత్సర్‌లో నద్వ (విద్యావంతుల) వద్దకు రాలేను. ఎందుకనగా వారి గురించి నాకు సదాభిప్రాయము లేదు. నిజమైన విషయమేమనగా నేను వారిని నిష్టాపరులని భావించడం లేదు. (తర్వాత ఎవరినైనా అల్లాహ్ తఆలా నిష్టాపరునిగా చేసినచో అతని దయ అగును), పవిత్ర ఖుర్‌ఆన్ విజ్ఞాన విషయములు సైతం వారికి తెలియవు. ఎందుకనగా ఈ విషయము పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తి لَا يَمَسُّهٗٓ اِلَّا الْمُطَهَّرُوْنَ (అల్ వాఖిఅహ్:56/80) అనగా 'దీని (ఖుర్‌ఆన్) వాస్తవమును, కేవలము పవిత్రులే పొందుదురు' పై ఆధారపడి వున్నది. కావున వారిని న్యాయనిర్ణేతలు గా నేను ఎలా అంగీకరించగలను. వారిలోని ఎన్నుకోబడిన కొందరు మౌల్వీలు సత్యాన్వేషులుగా ఖాదియాన్ వచ్చినచో నేను వారికి ప్రత్యక్షముగా సందేశము అందించగలను. లేనిచో అల్లాహ్

కార్యము కొనసాగుతుంది. ఏ వ్యతిరేకి దీనిని నివారించలేడు. వ్యతిరేకునితో తీర్పు తీసుకోవడంలో అర్థము లేదు. హాఫిజ్ గారి ఈ కరపత్రము వలన ప్రచారము కొరకు మేము ఒక అవకాశము పొందగలము. ప్రకటనకర్తలు తమ ప్రకటనలపై నిలబడి వున్నట్లు, ఎన్నడు పశ్చాత్తాపము ప్రకటించనట్లు రుజువు కానంత వరకు 'ఖత్‌ఉల్ వతీన్' పుస్తకములో బూటకపు ప్రవక్తుత్వ ప్రకటనకర్తల గురించి వ్రాయబడిన కథనములన్నియు ఏమాత్రం విశ్వసించ దగ్గవి కావని హాఫిజ్ గారు గుర్తుంచుకోవలెను. అటువంటి వారు అదే నింద, అసత్య ప్రవక్తుత్వ ప్రకటనపై మరణించినట్లు, అప్పటి ఏ మౌల్వీ వారి అంత్యక్రియ ప్రార్థన చదవనట్లు, ముస్లిముల ఖబ్రిస్తాన్‌లో సమాధి కానట్లు ఆ కాలపు ఏదేని వ్రాతపూర్వక సాక్ష్యము లభించనంత వరకు ఇది రుజువు కాజాలదు. అల్లాహ్ తఆలా వాక్యములని వారు జీవితాంతం ప్రకటించిన దైవవాణీలు ఇప్పుడు ఎక్కడ వున్నాయి, ఆ దైవవాణీలతో కూడిన పుస్తకము ఎవరెవరి దగ్గర వున్నది. ఆ పుస్తకము లభించినచో వారు ఖచ్చితమైన దైవవాణిని ప్రకటించినారా, దాని వలన తమను తాము ఛాయ రూపమైన లేదా ప్రత్యక్ష ప్రవక్తగా ప్రకటించుకున్నారా, తమ దైవవాణిని ఇతర దైవ ప్రవక్తల అలైహిముస్సలాం వలె తమను తాము దైవ అవతారపురుషులుగా వారికి సమానంగా భావించినారా తద్వారా వారికి لَوۡتَقَوَّلَ అను సూక్తి తూగునా లేదా అని పరిశీలించ వచ్చును. تَقَوَّلَ అనునది గట్టి నమ్మకముతో కూడినదని హాఫిజ్ గారికి తెలియదు. నేను వివరిస్తున్నటువంటి ఈ మాటలు పవిత్ర ఖుర్‌ఆన్, బైబిల్ మాదిరిగా ఖచ్చితముగా దైవవాణీలని, నేను ఛాయరూప, పరోక్ష ప్రవక్తనని నేను చెప్తుంటాను. ధార్మిక విషయములలో ప్రతి ముస్లిం నాకు విధేయత

వహించవలెను. మసీహ్ మౌవూద్‌గా నమ్మట తప్పనిసరి. నాకు అందిన దైవవాణిని అల్లాహ్ తరపున అని నమ్మని వ్యక్తి ఆకాశమున శిక్షార్హుడు. ఎందుకనగా ఏ విషయమును నిర్ణీత సమయములో స్వీకరించవలెనో అతడు దానిని తిరస్కరించెను. నేను అసత్యుడిని అయినచో నాశనము చేయబడుతానని మాత్రమే నేను చెప్పడం లేదు. నేను మూసా, ఈసా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వలె సత్యుడనని, నా సత్య నిరూపణకు పది వేల కంటే అధిక సంకేతములను అల్లాహ్ చూపించెనని కూడ తెలుపు తున్నాను. పవిత్ర ఖుర్ఆన్ నా కొరకు సాక్ష్యమిచ్చెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నా గురించి సాక్ష్యమిచ్చిరి. నా రాక కాలమును గత ప్రవక్తలు నిర్ణయించారు. ఆ కాలము ఇదే. పవిత్ర ఖుర్ఆన్ సైతం నా రాక కాలమును నిర్ణయిస్తుంది. నా కొరకు ఆకాశముతో పాటు భూమి కూడ సాక్ష్యమిచ్చెను. నా కొరకు సాక్ష్యమివ్వని సందేశహరులు ఎవ్వరు లేరు. నా ద్వారా పది వేల సంకేతములు బహిర్గతమైనవని నేను చెప్పినది అనివార్య కర్తవ్యము గా చెప్పినవే. వాస్తవానికి ఎవరి హస్తములో నా ప్రాణమున్నదో ఆ అల్లాహ్ ప్రమాణముగా చెప్తున్నాను వేలాది సంపుటిలతో కూడిన పుస్తకములో నేను నా సత్య నిదర్శనములను వ్రాయదలచినచో ఆ పుస్తకము ముగిసి పోవును కాని నా నిదర్శనములు ముగిసి పోవని నేను నమ్ముతున్నాను. అల్లాహ్ ఆలా తన పవిత్ర శాసనము (ఖుర్ఆన్)లో ఇట్లు నుడివెను.

وَاِنْ يَّكُ كَاذِبًا فَعَلَيْهِ كَذِبُهٗ ۚ وَاِنْ يَّكُ صَادِقًا يُّصِبْكُمْ
بَعْضُ الَّذِىْ يَعِدُكُمْ ؕ اِنَّ اللّٰهَ لَا يَهْدِىْ مَنْ هُوَ مُسْرِفٌ كَذَّابٌ

(అల్ ము'మిన్: 40/29)

అనగా అతడు అబద్ధములాడు వాడే అయినచో మీరు

చూస్తుండగానే అతడు నాశనమైపోవును. అతని అబద్ధపు శిక్ష అతనికే కలుగును. కాని అతడు సత్యవంతుడే అయినచో అతడు మీ గురించి చేసిన కొన్ని భవిష్యత్‌వాణీలు పూర్తి అగును. అతడు చూస్తుండగానే మీరు ప్రాణాలు కోల్పోవుదురు. హద్దులు మీరిన వానికి, ఎక్కువ అబద్ధములాడు వానికి అల్లాహ్ ఎన్నటికి విజయము కలిగించదు. దైవ శాసనములో గల ఈ ప్రామాణికము ప్రకారము మీరు నన్ను పరీక్షించండి, నా ప్రకటనను పరీక్షించండి. ఈ మౌల్వీలు నన్ను నాశనం చేయుటకు ఎలాంటి అవకాశమును వీడ లేదనే విషయము నిజము కాదా! అవిశ్వాస తీర్పులు సిద్ధము చేస్తూ వారి కాళ్ళు అరిగి పోయాయి. దూషణ కరపత్రములు సిద్ధము చేస్తూ చేస్తూ షియాలను కూడ వెనక్కి నెట్టారు. నాపై హత్యా ప్రయత్న వాజ్యములు మోపబడెను. అనేక సార్లు నేరపూరిత వాజ్యములతో నన్ను న్యాయస్థానముల వరకు లాగినారు. అనుచరులు మక్కాలో గడిపిన జీవితములో భరించిన అవమానము, బాధలు, కష్టములు తప్ప మరెవరి జీవితములో ఉదాహరణ లభించని విధంగా నా వద్దకు వచ్చిన వారిని బాధలకు గురి చేశారు. నన్ను విశ్వసించిన కొందరు విదేశాలలో అనగా వారి మాతృ దేశములలోనే హత్యకు గరైనారు. సారాంశమేమనగా నన్ను అంతమొందించుటకు, నా వద్దకు వస్తున్న ప్రజలను నివారించుటకు శతవిధాలా కృషి చేశారను విషయమును తిరస్కరించలేరు. ఎలాంటి అవకాశమును వీడలేదు. అనేక సిగ్గుమాలిన పనులకు సైతం ఈ మౌల్వీలు పాల్పడ్డారు. నాపై దుష్ప్రచారము చేశారు. అసత్య సంఘటనలతో ప్రభుత్వమును నాకు వ్యతిరేకంగా రెచ్చగొట్టిరి. కాని తుదకు దీని ఫలితము ఏమైనదో మీకు తెలుసా? నేను అభివృద్ధి పొందుతూ పోతున్నాను. వీరు నన్ను అసత్యుడు, అబద్ధీకుడు అని

నిలబడి, త్వరగా వీరు నన్ను హతమార్చాలని స్వయంగా భవిష్యవాణీలు చేసినప్పుడు నా వెంట ఎలాంటి సంఘము లేకుండెను. వ్రేళ్లపై గణించగలిగే కొందరు వ్యక్తులు మాత్రమే వుండిరి. బరాహీన్ కాలములో అనగా బరాహీన్ అనే పుస్తకము ముద్రించబడుతున్నప్పుడు నేను ఒక్కడినే వుంటిని. అప్పుడు నాకు తోడుగా ఒక్కరైనా వున్నట్లు ఎవరైనా నిరూపించగలరా! ఆ కాలములో అల్లాహ్ తఆలా నాకు 50 కంటే అధిక భవిష్యవాణీలలో ఇట్లు సందేశము అందించెను. ఇప్పుడు నువ్వు ఒంటరిగానే వున్నావు. కాని ఒకప్పుడు నీ వెంట ఒక ప్రపంచము వుండును. మరల ఒకప్పుడు నీకు ఎంత వైభవము లభించుననగా చక్రవర్తులు నీ దుస్తుల నుండి శుభమును ఆశింతురు. ఎందుకనగా నీకు శుభము అందించబడును. పవిత్రుడైన అల్లాహ్ కోరినదే చేయును. అతడు నీ సంఘమును, నీ జమాఅత్‌ను ప్రపంచములో వ్యాపింప జేయును. వారికి శుభము కలిగించును. వారు అతని ప్రతిజ్ఞపై నిలిచి వున్నంత వరకు వారి గౌరవమును ప్రపంచములో స్థిరపరచును. ఇచట బరాహీనె అహ్మదియ్యలోని భవిష్యవాణీల అనువాదము వ్రాయబడెను. చూడండి ఒకప్పుడు నా వెంట ఒక్కరు కూడ లేకుండెను. అల్లాహ్ తఆలా నాకు ఈ దుఆ బోధించెను. رَبِّ لَا تَذَرْنِیْ فَرْدًا وَّ اَنْتَ خَیْرُ الْوٰرِثِیْنَ (అల్ అన్బియా:21/90) అనగా ఓ నా ప్రభువు! నన్ను ఒంటరిగా చేయకుము. వారసులలో నీవే ఉత్తమ వారసుడవు. దైవవాణి ద్వారా అందిన ఈ ప్రార్థన బరాహీన్‌లో వ్రాయబడినది. అప్పుడు నేను అనామకునిగా వుంటినని ప్రస్తుతం బరాహీనె అహ్మదియ్యహ్ స్వయంగా సాక్ష్యము ఇస్తుంది. వ్యతిరేకతను తట్టుకొని వివిధ ప్రాంతములలో నా జమాఅత్ సంఖ్య ఇప్పుడు ఒక లక్ష కంటే ఎక్కువైనది. ఇది మహిమ

కాదా! నన్ను అణచి వేయుటకు నాకు వ్యతిరేకంగా వీరు ప్రతి ఒక్క మోసమునకు ప్రణాళికలు రచించి, ఉపయోగించారు. కాని చిన్న పెద్దా తేడా లేకుండా ఈ మౌల్వీలు, వీరి మిత్రులందరు విఫలమైనారు. ఇది మహిమ కానిచో మహిమ దేనిని అంటారో స్వయంగా బాహ్య చొక్కాలు మాత్రమే ధరించిన నద్వ మౌల్వీలే చెప్పండి. నేను అద్భుతాలు చూపించనిచో నేను అసత్యుడనే. పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా ఇబ్నె మర్యమ్ మరణము రుజువు కానిచో నేను అసత్యుడనే. మిరాజ్ హదీసు మర్యమ్‌ను మృత ఆత్మలలో పరిగణించనిచో నేను అబద్ధీకుడనే. (బుఖారి, కితాబ్ మనాఖిబిల్ అన్సారి బాబుల్ మిరాజి) ఈ సమాజపు ఉత్తరాధికారులు ఈ సమాజము నుండే అగుతారని నూర్ అధ్యాయము వెల్లడించనిచో నేను అసత్యుడనే. పవిత్ర ఖుర్‌ఆన్ నా పేరు మర్యమ్ కుమారుడు అని పెట్టనిచో నేను అబద్ధీకుడనే. ఓ అంతమగు మానవులారా! చైతన్యవంతులు కాండి! గ్రహించండి! నేటికి 22 సంవత్సరముల కంటే ముందే బరాహీనె అహ్మదియ్యాహ్ పుస్తకములో చేయబడిన భవిష్యవాణీలు వ్యతిరేకులు ఇంతగా వ్యతిరేకించినను తుదకు పూర్తి అగుట కంటే మరో చమత్కారము ఏముండును. ఆ కాలములో నాకు తోడుగా ఒక్క వ్యక్తి కూడ వున్నట్లు మీరు నిరూపించలేరు. కాని ఇప్పుడు నా జమాఅత్ సభ్యులను ఒక్క చోట ప్రోగు చేసినచో ఆ ప్రాంతము అమృత్సర్ నగరము కంటే మించి పోవునని నేను నమ్ముతున్నాను. వాస్తవానికి బరాహీనె అహ్మదియ్యాహ్‌లో ఈ భవిష్యవాణి చేయబడినప్పుడు నేను ఒంటరిగా వుంటిని. మౌల్వీల ఆటంకములు మధ్యలో ఎదురుకానిచో ఈ భవిష్యవాణి రెట్టింపు అయ్యేది కాదు. కాని ఇప్పుడు మౌల్వీలు, వారి అనుయాయుల విరోధాత్మక ప్రయత్నములు ఈ చమత్కారమును రెట్టింపు చేసెను.

اِنۡ یَّكُ كَاذِبًا فَعَلَيۡهِ كَذِبُهٗ (అల్‌ము'మిన్:40/29) సూక్తి అంశము నకు అణుగుణంగా నేను సత్యవంతుడనని ఈ సూక్తి నిర్ణయించిన లక్షణముతో నాకు విముక్తి కలిగేది. ఇప్పుడు ఇంతేగాక బరాహీనె అహ్మదియ్యలోని అద్భుత భవిష్యవాణీలు ఈ కాలము కంటే 20 లేదా 22 సంవత్సరముల క్రితం ప్రపంచములో ప్రచురితమైనవి. అవి వేలాది శుభములు, విశిష్టతలతో పూర్తి అయినవి. ఇప్పుడు ఈ సూక్తి రెండవ భాగమును చూడండి. وَاِنۡ یَّكُ صَادِقًا یُّصِبۡكُمۡ بَعۡضُ الَّذِیۡ یَعِدُكُمۡ (అల్ ము'మిన్:40/29) ఈ ప్రమాణము కూడ ఎంతో గొప్ప స్థాయిలో పూర్తి అయినది. అల్లాహ్ తఆలా నన్ను ఉద్దేశించి ఇట్లనెను. اِنِّیۡ مُهِیۡنٌ مَنۡ اَرَادَ اِهَانَتَكَ నిన్ను అవమానపర్చిన ప్రతి ఒక్క వ్యక్తి తన అవమానమును స్వయంగా చూడనిదే మరణించడు. నన్ను ఎదురించిన ఫలితంగా దేవుని ఆదేశంతో ఏదేని అవమానము ఎదుర్కొన్నారా లేదా అని ఇప్పుడు మౌల్వీలనే అడగండి. పవిత్ర ఖుర్‌ఆన్ ఈ భవిష్యవాణి یُّصِبۡكُمۡ بَعۡضُ الَّذِیۡ یَعِدُكُمۡ నన్ను అవమానపర్చిన వ్యక్తి నాకు అనుకూలంగా పూర్తి కాలేదని చెప్పగలడా! పవిత్ర ఖుర్‌ఆన్ 'కొన్ని' అనే పదమును వాడి హెచ్చరించు భవిష్యవాణి కొరకు 'కొన్ని' అనే ఉదాహరణ సరిపోతుందని చెప్పెను. కాని ఇక్కడ ఉదాహరణలు తక్కువేమి లేవు. వ్యతిరేకులకు ఇందులో ఏమైనా తక్కువ అవమానమున్నదా! గులాం దస్తగీర్ తన పుస్తకము 'ఫతహ్ రహ్మానీ'లోని పుట 27లో నా కొరకు సాధారణ పదములలో అనగా మా ఇద్దరిలో అసత్యునిపై శాపము పడాలని దుఆ చేసిన తర్వాత కొన్ని రోజులలో తాను స్వయంగా మరణించెను. ❁[2] ముహమ్మద్ హసన్ భీం తన

❁(2) చూడండి! ఇది చమత్కారము కాదా. మక్కాలోని కొందరు అవివేక మౌల్వీలతో ఏ మౌల్వీ అయితే నాపై అవిశ్వాస తీర్పు వ్రాయించెనో అతడు ముబాహిలహ్ (శాపము) చేసి స్వయంగా మరణించెను. ***సమాప్తం.***

రచనలో لعنت الله على الكاذبين అనగా అసత్యుల పై అల్లాహ్ శాపము పడుగాక! అని నాకు వ్యతిరేకంగా వ్రాసిన తర్వాత తన పుస్తకమును పూర్తిగా రచించక ముందే కఠిన శిక్షతో మృత్యువు వాత పడెను. పీర్ మెహెర్ అలీ షాహ్ తన పుస్తకములో నాకు వ్యతిరేకంగా لعنت الله على الكاذبين అనగా అసత్యులపై అల్లాహ్ శాపము పడుగాక! వ్రాసిన తర్వాత దొంగతనములో ఈ విధంగా దొరికి పోయెను. ۞(3) అతడు ముహమ్మద్ హసన్ మొత్తం పుస్తకమును దొంగలించి నేను రచించానని ప్రకటన చేసెను. ఇలా అబద్ధము చెప్పి దాని పేరు 'సైఫె చిష్తియాయి' అని పెట్టెను. ఇంకా మూడవ రకమైన ఆపద ఇలా పడెను. నా పుస్తకము 'ఈజాజుల్ మసీహ్'పై చేసిన విమర్శలన్ని తప్పు అని తేలెను. కాని అతడింకా పునఃపరిశీలించక ముందే అతడు మృతి చెందెను. అరబి బొత్తిగా తెలియనందున ఇతడు ఆ విమర్శలన్నిటిని నిజమే అని భావించెను. ఇప్పుడు చెప్పండి ఇదొక రకమైన మరణమా

۞(3) ముహమ్మద్ హసన్ మృతుని విమర్శలను నమ్మి మెహెర్ అలీ నాపై ఈ విధంగా మూర్ఖత్వ ఆరోపణలు చేసెను. అరబిలోని కొన్ని ప్రముఖ సామెతలు లేదా మఖామాతె హరీరీలో వున్నటువంటి వాఖ్యములు నా పుస్తకములో పంక్తుల రూపంలో లభించును. ఇవి రెండు మూడు వరుసల కంటే ఎక్కువ లేవు. ఒక రకంగా ఆ మూర్ఖుని దృష్టిలో ఇది దొంగతనముగా కనిపించెను. కావున ఇటువంటి సందర్భములో ఒక భవిష్యవాణి إِنِّي مُهِينٌ مَنْ أَرَادَ إِهَانَتَكَ తన మహిమ చూపవలసి వుండెను. కనుక అతడు మొత్తం పుస్తకమునే దొంగలించినట్లుగా నిరూపితమయ్యెను. అతడు అబద్ధమాడెను, తప్పుడు అభిప్రాయాలను అనుసరించెను, ఇది పొరపాటని అతడు గ్రహించలేక పోయెను. ఇలా అతడు మూడు కఠిన నేరములలో పట్టుబడెను. ఇది చమత్కారము కాదా? ***సమాప్తం.***

కాదా! పుస్తకపు వ్యాసమును దొంగలించెను. ఆ దొంగతనము పట్టుబడెను. అతడు పీఠాధిపతి అయినను నేనే ఈ పుస్తకమును రచించానని అబద్ధము చెప్పెను. దొంగలించినదంతా తప్పుల తడక అని తర్వాత తేలెను. ఈ శిక్ష కంటే నరకపు శిక్ష ఏమైనా ఎక్కువ వుండునా! ❁[4] అనంతరం హాఫిజ్ గారికి చెప్పదలచిన విషయ సారాంశము ఏమనగా నేను అసత్యుడిగా నిరూపించ బడుటకు పవిత్ర ఖుర్ఆన్ వలె (నేను ప్రకటన చేసిన విధంగా) ఎలాంటి సందేహము లేని దివ్యవాణి నాకు అందినదని ప్రవక్తుత్వ ప్రకటనకర్త ఏదేని దివ్యవాణి పుస్తకము బయటపడుట సరిపోదు. అతడు పశ్చాత్తాపము వ్యక్త పరచకుండానే మరణించినట్లు, అతన్ని ముస్లిములు తమ ఖబ్రిస్తాన్‌లో సమాధి చేయలేదని, అతడు ఏదేని శిక్షతో మరణించలేదని కూడ రుజువు కావలెను. వాస్తవానికి ఇంతటితోనే ఒక బూటకపు ప్రవక్తుత్వ దావాదారుడు నాకు సమానంగా నిలువ లేడు. ఎందుకనగా నాకు సహాయంగా మహిమలు కూడ వున్నాయి. ఇంకా నేను విశ్వసించునదేమనగా హాఫిజ్ గారు ప్రయత్నిస్తు మరణించినను లేదా మరొకరు అబూ ఇస్‌హాఖ్ ముహమ్మద్ దీన్ ద్వారా మరొక వెయ్యి సంవత్సరముల

❁(4) మెహెర్ అలీ ఈ దొంగతనము, పైపెచ్చు తప్పులను నమ్ముట, అమాయకంగా మరియమ్మ కుమారుణ్ణి సజీవంగా వున్నాడని నిర్ణయించుట మొదలగు విషయములు కూడ కేవలం అతని మూర్ఖత్వము, అవివేకముతో జరిగినవి. వీటన్నిటి గురించి నేను ఒక అద్భుతమైన పుస్తకమును రచిస్తున్నాను. దాని పేరు 'నుజూలుల్ మసీహ్'. దానితో చిష్తియాయి డప్పు మొత్తం తునాతునకలై అందులో మట్టి ధూళి మాత్రమే మిగిలి పోవును. అది మెహెర్ అలీ కండ్లలో పడును, అతని జీవితము కష్టాల పాలగును. ఈ పుస్తకములోని 11 భాగాలు ముద్రించబడినవి. ***సమాప్తం.***

పుస్తకము 'ఖత్‌వుల్ వతీన్' వ్రాయించినను, అటువంటి వ్యక్తి తనకు ఆత్మ హత్యను ఇష్టపడి మృత్యువు వాతపడినను హాఫిజ్ గారి కోరిక తీరనే తీరదు. ఎందుకనగా నేను సుమారు 23 సంవత్సరము ల నుండి వరుసగా నా దివ్యవాణీలను నేటి వరకు ప్రచురిస్తున్నాను. ఇలాగే అతని ద్వారా వరుసగా 23 సంవత్సరముల దివ్యవాణీల సంకలనమును వారు ప్రవేశ పెట్టలేరు. వాటిపై అతడు నా లాగా ప్రమాణము చేసి ఇట్లు ప్రకటించవలెను. ఇది నిశ్చయముగా దివ్యవాణి, ఇది నిస్సందేహంగా దేవుని సువార్తవాణి, నేను అసత్యమాడినచో నాపై దైవ శాపము పడుగాక. నేను నా పుస్తకములో నా గురించి ఇవే పదాలను వ్రాశాను. అసత్యులతో నన్ను పోల్చుట చాలా అల్ప విషయము. నేను ఇంతకంటే అధిక సాక్ష్యాధారాలు కలిగి వున్నాను. వేలాది మహిమలు ఇప్పటి వరకు బహిర్గతమైనవి. వాటికి వేలాది సాక్షులు వున్నారు. పవిత్ర ఖుర్‌ఆన్ నన్ను బలపరుస్తుంది. కావున పోటీపడుతున్నప్పుడు ఒక అసత్యునికి పోటీగా నేను ఆయా సాక్ష్యాలను అడుగుట నా హక్కు కాదా! నాకు తప్ప మరెవరి కొరకు దారె ఖుత్నీ హదీస్ ప్రకారము సూర్య చంద్ర గ్రహణములు సంభవించినవి. (దారె ఖుత్నీ, కితాబుల్ ఈదైన్) హదీసుల ప్రకారము తావూన్ మహమ్మారి ఎవరి కొరకు వ్యాపించినది. (ముస్లిం కితాబుల్ ఫిత్‌న్) ఎవరి కొరకు తోక చుక్క ప్రత్యక్షమైనది. (బిహారుల్ అన్వార్ సంపుటి 52 పుట 268) ఎవరి కొరకు లేఖ్రామ్ మొదలగు సంకేతములు వెలువడినవి. కనుక నద్వతుల్ ఉలమా (నద్వ పండితులు) తమ పేరుకు తగ్గట్టు తమ స్వంత మార్గదర్శనము కొరకు హాఫిజ్ గారు ఇందులోని కొంత భాగము పొందినను పొందకపోయినను హాఫిజ్ గారితో ఇటువంటి ప్రవక్తృత్వ దావాదారుల సాక్ష్యము ప్రమాణ పూర్వకంగా

అడగవలెను. అనగా వరుసగా 23 సంవత్సరముల వరకు సువార్తవాణి అందిన అసత్య దివ్యవాణి దావాదారుల సాక్ష్యములు. మేము వాస్తవానికి సందేశహరులమని, మా సువార్తవాణి పవిత్ర ఖుర్ఆన్ వలె ఖచ్చితమైనదని ప్రమాణము చేసి వారెక్కడ ప్రకటించినారో కూడ ఆధారాలను అడగండి. వారు తమ కాలపు మౌల్వీల ద్వారా అవిశ్వాసులని ప్రకటించబడ్డారా లేదా ప్రకటించబడక పోయినచో అందుకు కారణమేమి అని ప్రశ్నించండి. ఇలాంటి నిర్లక్ష్యము వహించిన ఇటువంటి మౌల్వీలు దుష్టులు, నేరస్తులా కారా! ఇటువంటి అసత్యవాదులు ముస్లిముల సమాధులలోనా లేక విడిగానా ఏ సమాధులలో సమాధి చేయబడ్డారో అడగండి. ఇస్లామీయ ప్రభుత్వములో హతమైనారా లేదా శాంతియుతంగా జీవితము గడిపినారా! ❁(5) హాఫిజ్ గారితో ఇందుకు ఆధారాలను అడగండి. అనంతరం నా మహిమలు, ఇతర పవిత్ర ఖుర్ఆన్, హదీసులు అద్భుత సాక్ష్యాలు, ఆధారాలను పోల్చుటకు నద్వ విద్యావంతులు ఖాదియాన్‌కు రండి. నాతో మహిమలు, పవిత్ర ఖుర్ఆన్, హదీసులు అద్భుత సాక్ష్యాలు, ఆధారాలను సేకరించండి. అనంతరం గత సందేశహరుల పద్ధతి ప్రకారము నేను సాక్ష్యము ఇవ్వనిచో నా పుస్తకములన్నిటిని దహనం చేయవచ్చునని నేను అంగీకరిస్తున్నాను. కాని ఇంతటి దైవభక్తితో

❁(5) ఇస్లాం ప్రభుత్వములో వుండగా ప్రవక్తుత్వ దావాదారుడైన ఇటువంటి వ్యక్తి ముస్లిముల ఖబ్రిస్తాన్‌లో సమాధి చేయబడలేదని, అతని అంత్యక్రియ ప్రార్థన చదవబడలేదని చెప్పుట సరిపోదు. అతడు మార్గభ్రష్టుడైనందున హతమార్చబడినట్లు సాక్ష్యాధారాలు చూపించుట కూడ అనివార్యమగును. కాని హాఫిజ్ గారు ఈ సాక్ష్యాధారాలు చూపించినచో ఏ విషయము నుండి వారు పారిపోతున్నారో దానినే అంగీకరించినట్లు అగును. ***సమాప్తం.***

కూడిన పని ఎవరు చేస్తారు. ఇంతగా కష్టపడవలసిన అవసరం నద్వకు ఏమున్నది. అల్లాహ్‌తో భయపడుటకు ఇంతటి పరలోక చింతన ఎవరికి గలదు. కాని నద్వ విద్యావంతులు ఒక్కొక్కరు గుర్తుంచుకోవలెను. వారు శాశ్వతంగా ఈ ప్రపంచములో వుండరు. మరణములు వరుసగా సంభవిస్తున్నవి. వారు ఏ వృథా పనికిమాలిన పనులలో నిమగ్నమై వున్నారో, దేని పేరు వారు ధర్మము అని పెడ్తున్నారో అల్లాహ్ ఆకాశము నుండి చూస్తున్నాడు. అది ధర్మము కాదని అతనికి తెలుసు. వారు పొట్టుతో రాజీ పడుతున్నారు. లోపల వున్న పదార్థము (గుజ్జు) వారికి తెలియనే తెలియదు. ఇది ఇస్లాం మేలు కాదు ఇది ఇస్లాం దురదుష్టము. దేవుని మసీహ్ రద్దు చేయబడినందున ప్రపంచములో పెద్ద తప్పు జరిగెనని వారికి తెలివి తేటలున్నచో అర్థము చేసుకునేవారు. ఈ విషయము మరణించిన తర్వాత ప్రతి ఒక్కరికి తెలుస్తుంది. నువ్వు అమృత్సర్ రానిచో ప్రపంచములో నువ్వు అసత్యుడిగా భావించబడుతావని హాఫిజ్ గారు నన్ను హెచ్చరిస్తున్నారు. ఓ హాఫిజ్ గారు! ప్రపంచము ఎవరిది! దేవునిదా లేక మీదా! మీరు ఇప్పటికీ నన్ను అసత్యుడిగానే భావిస్తున్నారు. ఇంతకంటే ఎక్కువ మరేమి జరగవచ్చును. మీ ప్రపంచమును మేము పట్టించుకోము. ప్రతి ఒక్కరి ప్రాణము నా దేవుని పాదాల క్రింద వున్నది. ఓ చెడు ఆకాంక్షి అయిన హాఫిజ్! విను! ఎంతవరకు దేవుని సహాయ సహాకారాలు నా అభివృద్ధికి దోహదపడుతున్నాయో నీకేమి తెలుసు. ఈర్ష్య పడు ప్రజలు మరణించినను ఈ ప్రగతి ఆగదు. ఎందుకనగా ఇది మానవుని చేతితో కాక దేవుని హస్తముతో, దేవుని వాగ్దానముతో జరుగుతున్నది. నా జమాఅత్‌తో దేవుడు పంజాబ్, భారత దేశమును నింపెను. కొన్ని సంవత్సరాలలోనే ఒక లక్ష కంటే అధిక ప్రజలు

నా బైఅత్ చేశారు. ఆకాశములో ఎవరికి సహకరించబడుతుండో ఇప్పటికి మీకు అర్థము కావడం లేదా! నా దృష్టిలో తావూన్ వల్లనే సుమారు పది వేల మంది నా జమాఅత్‌లో ప్రవేశించారు. కొద్ది రోజులలోనే నా జమాఅత్‌తో భూమి నిండుతుందని నేను నమ్ముతున్నాను. ఓ హాఫిజ్ గారు! ఖాదియాన్‌లో ఒక జ్యోతి అవతరించినది, కాని నా సంతానము దానిని పొందదని మౌల్వీ అబ్దుల్లాహ్ ఘజ్నవీ గారు చెప్పారని నాకు ప్రత్యక్షంగా చెప్పిన హాఫిజ్ మీరే కాదా! విచారము! మీరు అబ్దుల్లాహ్ గారికి సమాధిలో బాధ కల్గించారు. వారి వాక్కుకు విరుద్ధంగా మీరు వ్యవహరింతురని వ్రాసి వుండెను. మేరే చెప్పండి మియాఁ ముహమ్మద్ యాఖూబ్ మీ స్వంత సోదరులేనా కాదా! వారికి కూడ మౌల్వీ అబ్దుల్లాహ్ ఘజ్నవీ గారు ఖాదియాన్ గురించి తెలుపుతు ఖాదియాన్‌లో జ్యోతి అవతరించునని, అతడే గులాం అహ్మద్ అని చెప్పారని వారు సుమారు పది సంవత్సరముల నుండి ప్రకటిస్తున్నారు. ఇప్పటి వరకు వారు ఈ సాక్ష్యముపై నిలిచి వున్నారని తెలిపినారు. వారి ఉత్తరము భద్రంగా వున్నది. మీరు హాఫిజ్ అయి కూడ నిజమైన హాఫిజ్ (రక్షకుని)పై నమ్మకము కలిగి లేరు. ప్రజల భయముతో అబద్ధమాడుతున్నారు. అబ్దుల్లాహ్ గారి ఈ దివ్య స్వప్నములు ఎలాంటివి! వారితోనే అవి మట్టిలో కలిసిపోయాయని నేను ఆశ్చర్యములో వున్నాను. మీ లాంటి వారి పెద్ద ఉత్తరాధికారి సైతం వారిని గౌరవించలేదు. సన్మార్గము పొందిన వారిని అల్లాహ్ తఆలా కరుణించుగాక!

**రచయిత**

**మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని**

**4 అక్టోబర్ 1902**

# సకల ముస్లిములు, సత్యాన్వేషులకు మరియు దాహముతో నున్న వారికి ఒక గొప్ప శుభవార్త

హజ్రత్ ఈసా అలైహిస్సలాం గారి మహిమాన్విత జీవితము, పవిత్ర ఖుర్ఆన్ సాక్ష్యములకు విరుద్ధంగా ఆకాశమునకు వెళ్లిపోవుట మరణించకున్నను మరణించిన ప్రవక్తల ఆత్మలలో ఒక రకంగా మృతి చెంది స్వర్గములో ప్రవేశించుట లాంటి విషయములన్నియు వాస్తవానికి నిజమైన ధర్మమునకు ఒక మచ్చగా వుండెను. చాలా సుదీర్ఘ కాలము నుండి పశ్చిమమును అనుసరిస్తున్న నాస్తికుల ఋణము ఇస్లామ్ మతస్తులపై కొనసాగుతున్నది. అమాయక ముస్లిములు కూడ ఈ ఋణమును తమపై వేసుకొని క్రైస్తవుల కొరకు చాలా వడ్డీ పెంచిరి. ఫలితముగా ఈ దేశములో అనేక లక్షల మంది మార్గభ్రష్టులై క్రైస్తవుల చేతిలో బలైపోయారు. ఈ ఋణము చెల్లించుటకు ఎలాంటి మార్గము కనిపించడం లేదు. యుసూ దేవుడు అయినందున తన శరీరముతో ఆకాశానికి వెళ్లిపోయారని క్రైస్తవులు అంటారు. కాని మీ సందేశహరుడు వలస తర్వాత మదీనా వరకు కూడ ఎగిరి చేరుకోలేక పోయారు. సౌర్ గుహలోనే మూడు రోజుల వరకు దాక్కొని వున్నారు. చివరికి

ఎంతో కష్టముతో మదీనాకు చేరుకున్నారు. అయినను జీవితము సహకరించనందున పది సంవత్సరముల తర్వాత మృతి చెందారు. ఇప్పుడు వారు సమాధిలో, భూమి లోపల వున్నారు. కాని యుసూ మసీహ్ ఆకాశములో బ్రతికి వున్నారు. శాశ్వతంగా జీవిస్తారు. వారే మరల రెండవ సారి ఆకాశము నుండి దిగి, న్యాయమును స్థాపిస్తారు. వారిని దేవుడిగా భావించని ప్రతి ఒక్కరు బంధించ బడుదురు, అగ్నిలో పడవేయ బడుదురు.

ముస్లిముల వద్ద దీనికి ఎలాంటి సమాధానము లేదు. ఎంతో సిగ్గుపడుతు అవమాన పడేవారు. ఇప్పుడు యుసూ మసీహ్ దైవత్వము తేలిపోయెను. ఆకాశమునకు ఎక్కే కుట్ర బట్టబయలై పోయెను. మొదటి విషయము ఏమనగా వెయ్యి కంటే ఎక్కువ వైద్య పుస్తకములు వెలుగులోకి వచ్చినవి. వాటిలో ఈ ఔషధము ప్రస్తావించబడినది. వీటిని గత కాలములో రోములు, యూనాన్ ప్రజలు, అగ్ని పూజారులు, క్రైస్తవులు, అందరి తర్వాత ముస్లిములు సైతం వాటిని అనువదించారు. వాటిలో ఒక ఔషధము ఈసా మర్‌హమ్ (ఔషధ పట్టి) అని వ్రాసి వున్నది. ఈ ఔషధ పట్టి హజ్రత్ ఈసా కొరకు అనగా సిలువ వలన వారికి తగిలిన గాయాల చికిత్స కొరకు సిద్ధము చేయబడెనని వాటిలో తెలుపబడెను. ఇంకా కాశ్మీర్‌లో హజ్రత్ ఈసా అలైహిస్సలాం సమాధి కూడ లభించినది. ఇంతే గాక అరబి, పారసీక భాషలలో పాత పుస్తకములు వెలుగు లోకి వచ్చినవి. వాటిలో కొన్ని వెయ్యి సంవత్సరముల క్రితం నాటి రచనలు. అవి హజ్రత్ ఈసా అలైహిస్సలాం మృతి గురించి వార్త నందిస్తున్నవి. వారి సమాధి కాశ్మీరులో గలదని అవి తెలుపుచున్నవి. వీటన్నిటి తర్వాత నేడు మాకు ఒక విషయము తెలిసినది. ఒక రకంగా అది నేడు ముస్లిములకు పండుగ

వాతావరణం కల్పించెను. అదేమనగా కొద్ది రోజుల క్రితమే పిత్రస్ అనుచరుని ద్వారా సంతకము చేసి వున్న ఒక కాగితములో ఇబ్రానీ భాషలో వ్రాసి వున్నది యురోషిలంలో లభించినది. దానిని 'నూహ్ నావ' పుస్తకములో ప్రచురించాము. దానితో తెలియునదేమనగా సిలువ సంఘటన సంభవించిన తర్వాత సుమారు 50 సంవత్సరముల అనంతరం ఇదే ప్రాంతములో వారు మృతి చెందారు. ఆ కాగితమును ఒక క్రైస్తవ కర్మాగారము రెండున్నర లక్షల రూపాయలు చెల్లించి కొనుగోలు చేసినది. అది పిత్రస్ చేతి రాత అని ఋజువైనది. ఇంతటి మహోన్నత సాక్ష్యములు, గొప్ప ఆధారాలు లభించిన తర్వాత కూడ ఈసా ఆకాశములో ఇప్పటికి బ్రతికి వున్నారనే అవివేక విశ్వాసము కలిగి వుండుట దానిని వీడక పోవుట మూర్ఖత్వ మగును. ఇంతటి అద్భుత సాక్ష్యాధారాలను తిరస్కరించలేరు. నేడు మీ కొరకు పండుగ రోజు అయినందున మీకు శుభాకాంక్షలు. కావున గత అసత్య విశ్వాసములను విడిచి పెట్టండి. పవిత్ర ఖుర్ఆన్ ప్రకారము తమ విశ్వాసమును మార్చుకోండి. మరల చెప్తున్నాము. ఇది హజ్రత్ ఈసా గారి అందరికంటే గొప్ప అనుచరుని సాక్ష్యము. ఇది ఏ అనుచరుని చేతి రాత అనగా అతడు స్వయంగా ఈ కాగితములో నేను మరియమ్మ కుమారుని సేవకుడని వ్రాశాడు. నేను ఇప్పుడు 90 సం॥ల వయసులో ఈ కాతిగము వ్రాస్తున్నాను, మరియమ్మ కుమారుడు మృతి చెంది మూడు సంవత్సరములు గడుస్తున్నవని అతడు వ్రాసిన పదాలు వున్నవి. పిత్రస్ మరియు హజ్రత్ ఈసా దాదాపు దగ్గర దగ్గరలోనే జన్మించారని పెద్ద పెద్ద క్రైస్తవ పండితులు ఒప్పుకున్నట్లు నిరూపితమైనది. సిలువ సంఘటన జరిగినప్పుడు హజ్రత్ ఈసా వయసు 33 సంవత్సరములు వున్నట్లు హజ్రత్

పిత్రస్ వయసు 30 నుండి 40 సంవత్సరముల మధ్య వుండెను. (స్మిత్ నిఘంటువు (Smith's Dictionary) సంపుటి 3 పుట 2446, మోటీ ట్యూల్స్ న్యూ టెస్టమెంట్ హిస్టిరి, ఇతర చరిత్ర పుస్తకములను చూడగలరు) క్రైస్తవ మతములోని పెద్ద పెద్ద విద్యావంతులు ఈ ఉత్తరము గురించి చాలా పరిశోధనలు చేసి ఇది సరియైనదే అని తీర్మానించారు. ఇందుకు వారు చాలా ఆనందమును వ్యక్త పర్చినారు. మేము ఇంతకు ముందే ఇట్లు వ్రాశాము. ఈ రచనను చాలా గౌరవముతో చూడబెను, ఎవరి గ్రంథాలయము నుండి వారి మరణము తర్వాత ఈ కాగితము లభించినదో ఆ మహాత్ముని వారసులకు ఒక భారీ నగదు దానికి బదులు చెల్లించబడెను. ఆ మహాత్ముడు రోమన్ కేథలిక్ విశ్వాసము కలిగి వుండెను. అతడు హ్రజత్ ఈసాను దేవునిగానే కాక వారి తల్లిని కూడ దేవునిగా నమ్ముకునేవాడు. అతడు ఈ కాగితములను ఒక పాత పుణ్య ప్రసాదముగానే తన వద్ద పెట్టుకొనెను. అది ఇబ్రానీ భాషలో వున్నందున, ప్రాచీన వ్రాత పద్ధతిలో వుండడంతో అతనికి అందులో వ్రాసిన విషయము అర్థము కాలేదు. ఇదొక గొప్ప సంకేతము. పిత్రస్ ఉత్తరములో వెలువడిన సంకేతమే గాక ఇదొక క్రొత్త సంకేతము. హ్రజత్ ఈసా సిలువ మీద నుండి మరణించినట్లు భావించబడే విధంగా స్పృహ తప్పిన స్థితిలో క్రిందికి దింపబడిరని, మూడు రోజుల వరకు ఒక గుహలో చకిత్స పొందిన తర్వాత స్వస్థత లభించగా తెలియని ప్రదేశానికి వెళ్లి సుదీర్ఘ కాలము వరకు బ్రతికి వుండిరని కొన్ని ప్రాచీన క్రైస్తవ తెగలు విశ్వసించేవి. ఆయా విశ్వాసముల ప్రస్తావన ఆంగ్లేయుల పుస్తకములలో వివరముగా గలదు. వాటిలో స్ట్రాస్ (Strauss) రచించిన పుస్తకము 'న్యూ లైఫ్ ఆఫ్ జీసస్' (New Life of Jesus) వున్నది. ఇంకా

మరికొన్ని పుస్తకములు అనగా 'మాడ్రన్ డౌట్ ఏండ్ క్రిస్టియన్ బిలీఫ్', (Modern Doubt and Christian Belief) 'సూపర్ న్యాచురల్ రిలీజియన్' (Super Natural Religion) పుస్తకములు కూడ గలవు. ఈ పుస్తకముల కొన్ని పంక్తులను మేము మా పుస్తకము అయిన 'తుహ్ఫ గోల్డవియ' లో పొందుపర్చినాము.

**రచయిత**
**మీర్జా గులాం అహ్మద్ ఖాదియాని**
**6 అక్టోబర్ 1902**